## క్లుప్తంగా

### పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



**శాయంపేట :** మండల కేంద్రానికి చెందిన మామిడి ప్రమోద్ ఇటీవల సెల్‌ఫోన్ పోగొట్టు కొని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈకప్స్ రైటర్ రతీష్ సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఐటీఆర్ సాయంతో మొబైల్‌ను ట్రేస్ చేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రమోద్‌కు అప్పగించినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. మొబైల్ అప్పగించిన ఎస్సై దేవేందర్‌కు, పోలీస్ సిబ్బందికి బాధితుడు ప్రమోద్ కృతజ్ఞతలు తెలిపారు.

### సీఐని కలిసిన నాయకులు



**కమలాపూర్ :** సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఈ.హరికృష్ణను మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పద్మశాలి కులసంఘం నాయకులు వేర్వేరుగా కలిసి సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు రమేష్, ఐలయ్య, రమేష్, భిక్షపతి, విష్ణుదాసు, వంశీధర్‌రావు, ఇంద్రసేన, రామచంద్రం, శివకృష్ణ, శ్రీధర్, రాములు, నర్సింగం, భిక్షపతి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రమేష్, రాజేష్, మురళి, సారంగస్వామి, కిరణ్, కృష్ణ, చిరంజీవి, పాల్గొన్నారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన పాత బారికెట్లను సీఐ జేసీబీతో తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధితులు ఎలాంటి భయం లేకుండా నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తమ సమస్యలపై ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వీరభద్రరావు పాల్గొన్నారు.

### కదనభేరికి తరలిన నాయకులు



**ఎల్కతుర్తి :** కరీంనగర్‌లో నిర్వహించతలపెట్టిన బీఆర్‌ఎస్ కదనభేరి బహిరంగ సభకు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల నుంచి ఆపార్టీ నాయకులు మంగళవారం తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు మారుపాటి మహేందర్‌రెడ్డి, పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వాహనాల్లో తరలివెళ్లారు. ఎంపీపీ జక్కుల అనితారమేష్, జెడ్పీటీసీ రవీందర్, మాజీ ఎంపీపీ సంపత్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురేందర్, కుమారస్వామి, రాజిరెడ్డి, రమా, భిక్షపతి, మహబూబ్అలీ, శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శాలినీమహేందర్, నాయకులు సతీష్, బాబు, సంపత్‌రావు, సమ్మయ్య, శివాజీ, ప్రేమ్‌సాగర్, ప్రహ్లాద్‌రావు, శ్రీపతిరావు, కష్ణసాయి, శివకుమార్, శ్రీధర్‌రావు, కుమారస్వామి, శ్రీనివాస్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ గూటికి సమ్మిరెడ్డి



**ఐనవోలు :** మండలంలోని కొండపర్తి గ్రామానికి చెందిన బేతి సమ్మిరెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మంగళవారం హనుమకొండలో ఆయన నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ సీనియర్ నాయకుడు బేతి సమ్మిరెడ్డి హనుమకొండ మండల టీడీపీ అధ్యక్షుడిగా ఆరు సంవత్సరాలు పనిచేయడంతో పాటు సింగిల్ విండో చైర్మన్‌గా, ఏనుమాముల మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా గతంలో సేవలందించారు. సమ్మిరెడ్డి వెంట బొమ్మగాని శ్యామ్‌గౌడ్, బేతి చొక్కారెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. బుచ్చిరెడ్డి, జున్ను ఐలయ్య, మొహర మొద్దీన్ తదితరులు ఉన్నారు.

### పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**ఎల్కతుర్తి :** మండలంలోని దామెర ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల వీడ్కోలు సమావేశం మంగళవారం జరిగింది. మాజీసర్పంచ్ గుండా ప్రతాప్‌రెడ్డి హాజరై పరీక్షప్యాడ్లు, స్టేషనరీ సామగ్రిని అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదానందం పాల్గొన్నారు.

### బాధితులకు బియ్యం అందజేత

**ఎల్కతుర్తి :** మండలంలోని దామెర గ్రామానికి చెందిన ఒరుసు బొందమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పొన్నం యువసేన, కాంగ్రెస్ నాయకులు మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, మహేందర్, రాజేందర్, సుధీర్, సదానందం, ప్రశాంత్, బక్రీద్, తిరుపతి, నర్సింహులు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



ఐనవోలు : స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



దామెర : స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు



వేలేరు : సరస్వతీ మాత విగ్రహానికి పూలమాలలు వేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**ఐనవోలు :** విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. మండలంలోని పున్నేలు ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులుకు పాఠాలు బోధించారు. మండల విద్యాశాఖ అధికారిణిగా కోట కావ్య, హెచ్ఎంగా నల్ల స్వప్నికతో పాటు 23 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల హెచ్ఎం ఆర్ పరమేశ్వర్ మాట్లాడుతూ.. స్వయంపాలనతో విద్యార్థుల నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు వసంత, యాకయ్య, కొమురయ్య, ఇందిరా, స్వప్న, అంగన్‌వాడీ టీచర్లు నిర్మల, సుభద్ర పాల్గొన్నారు.

**దామెరలో..**

**దామెర :** మండలంలోని ఊరుగొండ గ్రామంలోగల ఎంపీపీఎస్ పాఠశాలలో మంగళవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలుగా అవంతిక వ్యవహరించగా ఉపాధ్యాయులుగా నితిన్, రచన, సాయి, సన్నీ, అక్షిత, పూజ, లాస్య పాఠాలు బోధించారు. ఊరుగొండ కాంప్లెక్స్ హెచ్ఎం సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు మల్లయ్య, రాజిరెడ్డి, విజయలక్ష్మి, సమత, జయ పాల్గొన్నారు.

**వేలేరులో..**

**వేలేరు :** మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులు మంగళవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సరస్వతిమాత విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తోటి విదార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన వారికి దాతలు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం గౌరిశెట్టి రాజన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం జోలికొస్తే గుణపాఠం తప్పదు



ధర్నా-రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

**ఎల్కతుర్తి:** రాజ్యాంగం ద్వారానే ఆరుసార్లు ఎంపీగా గెలిచి కేంద్రంలో అధికారం చేపట్టిన ఎంపీ అనంతకుమార్‌హెగ్డే రాజ్యాంగాన్ని మారుస్తామని అనడం హేయమైన చర్య అని దళిత సంఘం సీనియర్ నాయకుడు డ్యాగల సారయ్య మండిపడ్డారు. రాజ్యాంగం జోలికి వస్తే రాజకీయంగా సమాధి చేస్తామని హెచ్చరించారు. మంగళవారం అంబేడ్కర్ సంఘం భీమదేవరపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో హనుమకొండ- సిద్దిపేట రహదారిపై అంబేడ్కర్ సంఘం, దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా-రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఎంపీ అనంతకుమార్ హెగ్డే దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ ఎంపీ అనంతకుమార్ హెగ్డేపై దేశద్రోహం చట్టం కింద కేసు నమోదు చేయాలన్నారు. ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలకు ప్రధాని నరేంద్రమోదీ చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారతదేశ ప్రజల సంస్కృతి, స్వేచ్ఛ, మానవత్వాన్ని దెబ్బతీసేలా కుట్రలు పన్నుతున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్‌ను ప్రజాస్వామ్యవాదులు బుద్ధి చెప్పి రాబోయే ఎన్నికల్లో బీజేపీని గద్దె దించేందుకు కృషి చేయాలన్నారు. తెలంగాణ అంబేడ్కర్ సంఘం కన్వీనర్లు బొల్లంపల్లి రాజు, ఎల్తూరి ప్రేమ్‌రాజ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి చెప్యాల ప్రకాశ్, తూముల సదానందం, తాళ్లపల్లి జగన్, కొమ్ముల రవీందర్, దాట్ల రాజు, చిరంజీవి, సుదాకర్, చంటి రాజ్‌కుమార్, తిరుపతి, ప్రసాద్, జగదీశ్, అశోక్ పాల్గొన్నారు.

### గీత కార్మికుడికి గాయాలు



గాయపడిన మల్లయ్య

**కమలాపూర్ :** మండలంలోని కానిపర్తి గ్రామానికి చెందిన జనగాని మల్లయ్య అనే గీత కార్మికుడు మంగళవారం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుల వృత్తిలో భాగంగా మల్లయ్య తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి జారి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో మల్లయ్యకు తీవ్ర గాయాలు కాగా గమనించిన తోటి గీతకార్మికులు 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.

### జేసీబీ పట్టివేత

**ఐనవోలు :** మండలంలోని వనమాల కనిపర్తి శివారులో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుపుతున్న జేసీబీతో పాటు అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. అలాగే పంథిని గ్రామంలో ఆకేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నారు. జేసీబీ, ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై గైకడి అనిల్‌కుమార్ తెలిపారు.

### రేషన్ షాపు సీజ్

**దామెర :** మండలంలోని ఊరుగొండ గ్రామంలో 12వ నంబర్ రేషన్‌షాపుపై మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. 15 క్వింటాళ్ల బియ్యం అధికంగా నిల్వ ఉండడంతో షాపు సీజ్ చేసి డీలర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మొక్కలను సంరక్షించాలి : జెడ్పీసీఈఓ



నర్సరీలో రికార్డులను తనిఖీ చేస్తున్న సీఈఓ

**ధర్మసాగర్ :** నర్సరీల్లోని మొక్కలను సంరక్షించాలని హనుమకొండ జెడ్పీ సీఈఓ విద్యాలత అన్నారు. మండల కేంద్రంలోని నర్సరీని మంగళవారం ఆమె పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొక్కల ఎదుగుదల 95 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి కాలంలో ఎండతీవ్రత ఎక్కువగా ఉంటుందని, తాగునీటి సమస్య, ఇతర సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రజాపాలన హెల్ప్ డెస్క్ వద్ద దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పర్యవేక్షించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్, సూపరింటెండెంట్ రాంబాబు, పంచాయతీకార్యదర్శులు, కారోబార్ చల్లా మహేందర్ రెడ్డి, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌కు తరలివెళ్లిన మహిళలు

రాష్ట్ర ప్రభుత్వం సికింద్రాబాద్‌లో నిర్వహించిన స్వశక్తి మహిళా సదస్సుకు డ్వాక్రా మహిళలు తరలివెళ్లారు. ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, పరకాల, శాయంపేట, వేలేరు నుంచి ఆర్టీసీ బస్సుల్లో తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జెండాఊపి బస్సులను ప్రారంభించారు.

- సాక్షి నెట్‌వర్క్



ఎల్కతుర్తి : జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న నాయకులు



వేలేరు: జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సరిత



శాయంపేటలో..



పరకాలలో..



ఎల్కతుర్తి : భీమదేవరపల్లిలో..

## ఓటుహక్కును వినియోగించుకోవాలి

● ఎంపీడీఓ ఫణిచంద్ర



సమావేశంలో పాల్గొన్న ఎంపీడీఓ ఫణిచంద్ర

**శాయంపేట :** ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వినియోగించుకోవాలని ఎంపీడీఓ ఫణిచంద్ర కోరారు. మండల కేంద్రంలోని సురేఖ మండల సమాఖ్య సమావేశ మందిరంలో మంగళవారం నెహ్రూయువకేంద్రం వరంగల్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటుహక్కు ఆవశ్యకతను వివరించారు. పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఓటు హక్కుపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీఓ రంజిత్‌కుమార్, ఏపీఓ అనిత, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

### 14న సర్వసభ్య సమావేశం

**నడికూడ :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో రేపు ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చిర్రబోయిన శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. మండల అభివృద్ధితో పాటు పలు అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులు నివేదికలతో హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## సీఎం, మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం



**ఎల్కతుర్తి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేసిన సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేడ్కర్‌చౌక్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఎన్నిక మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఆనాడు ఇందిరమ్మ ఇళ్లు కట్టించిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు నిరుపేదలకు గూడు కట్టించేందుకు మరోసారి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, గోపి, సమ్మయ్య, ప్రభాకర్, మహేష్, అనిల్, రారాజు పాల్గొన్నారు.

### తాగునీటి బావికి మరమ్మతులు చేపడుతాం



**కమలాపూర్ :** మండలంలోని శ్రీరాములపల్లిలోగల బీడీ కంపెనీ వద్ద రోడ్డుకు ఆనుకొని ఉన్న బావికి మరమ్మతులు చేపడుతామని ఎంపీడీఓ బాబు అన్నారు. ప్రమాదకరంగా ఉన్న తాగునీటి బావికి మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరగా మంగళవారం ఏపీఓ రమేష్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న బావి పునర్నిర్మాణం కోసం పైస్థాయి అధికారులతో మాట్లాడి తక్షణమే చర్యలు చేపడుతామని అన్నారు. ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టి తాగునీరు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేశిని ఐలయ్యగౌడ్, నాయకులు విరాటి మాధవరెడ్డి, దేశాని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## 'చల్లా' దమ్ముంటే ప్రతిపక్షంలో ఉండే పోరాడు

● మాజీ ఎమ్మెల్యే భిక్షపతి



మాట్లాడుతున్న భిక్షపతి

**పరకాల :** పార్టీ మారే వారితో జరగబోయే నష్టం లేదంటున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దమ్ముంటే ప్రతిపక్షంలో ఉండే ప్రజా సమస్యలపై ప్రశ్నించాలని కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి సవాల్ విసిరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎమ్మెల్యే పదవిలోఉన్న సమయంలో తన స్వార్థ ప్రయోజనాల కోసం అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజల కోసం కాదనటానికి శ్రీనివాస కాలనీలో రోడ్డుకంటే ఎత్తుగా నిర్మాణం చేసిన కల్వర్టు, అసంపూర్తిగా చేపట్టిన డ్రెయినేజీ పనులే నిదర్శనమన్నారు. 2014లో చల్లా ధర్మారెడ్డి గెలిచినప్పటి నుంచి గ్రామాల సర్పంచ్‌లు అప్పులపాలై రోడ్డున పడే పరిస్థితి దాపురించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కార్ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయటాన్ని బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలువడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యే రేవూరిని విమర్శించే స్థాయి ధర్మారెడ్డికి లేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి, నాయకులు కొయ్యడ శ్రీనివాస్, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, ఒంటేరు సారయ్య, ఏకు రాజు, మాజీ ఎంపీపీ ఒంటేరు రాంమూర్తి, నాయకులు కొలుగూరి రాజేశ్వర్‌రావు, గోనాథ్ పాల్గొన్నారు.

## విజయ సంకల్ప సమ్మేళనానికి తరలిన నాయకులు



దామెర : జెండాఊపి బస్సులను ప్రారంభిస్తున్న కాళీప్రసాదరావు



శాయంపేట : హైదరాబాద్‌కు తరలివెళ్తున్న బీజేపీ నాయకులు

**దామెర :** హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో బీజేపీ నిర్వహించతలపెట్టిన విజయ సంకల్ప సమ్మేళనానికి మంగళవారం ఆ పార్టీ స్థానిక నాయకులు ఆర్టీసీ బస్సుల్లో తరలివెళ్లారు. బీజేపీ బూత్ స్థాయి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆపార్టీ నాయకుడు పగడాల కాళీప్రసాదరావు పార్టీ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాంరెడ్డి, మండల అధ్యక్షుడు నాగరాజు, నాయకులు రతన్‌కుమార్, రమేష్ పాల్గొన్నారు.

**శాయంపేట :** హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనానికి మంగళవారం బీజేపీ నాయకులు ఆర్టీసి బస్సుల్లో తరలివెళ్లారు. ఈ సమ్మేళనానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హాజరు కానున్న నేపథ్యంలో బీజేపీ బూత్‌స్థాయి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి, ఉప్పు రాజు, కడారి చంద్రమౌళి, కానుగుల నాగరాజు, బాసాని నవీన్, విద్యాసాగర్, రామకృష్ణ వెళ్లినవారిలో ఉన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి





ఆందోళన చేస్తున్న నిర్వాహకులు

**శాయంపేట :** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన తయారీ చేస్తున్న కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు రాధమ్మ కోరారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రాధమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేదవిద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ద్వారా పౌష్టికాహారం అందజేస్తున్నామని, కానీ సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులు తెచ్చి వంటలు చేస్తున్నామని వాపోయారు. కోడిగుడ్డుకు నాలుగు రూపాలయ చొప్పున ప్రభుత్వం ఇస్తుందని, బయట మార్కెట్‌లో ఏడు రూపాయలు పలుకుతున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ కూడా ఇవ్వడంలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉచితంగా గ్యాస్ సిలిండర్ సరఫరా చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సునిత, కట్టమల్లమ్మ, శారదమ్మ పాల్గొన్నారు.

## హక్కుల కోసం మహిళలు పోరాడాలి

● డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజేందర్



పూలే, రమాబాయి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఉపాధి హామీ కూలీలు

**దామెర :** మహిళలందరూ తమ హక్కులను పోరాడి సాధించుకోవాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఉపాధి హామీ కూలీలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే, అమ్మ రమాబాయి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ.. సమాజంలో ఎలాంటి హక్కులు లేకుండా అణిచివేతకు గురవుతున్న మహిళలకు భారత రాజ్యాంగం అనేక హక్కులను కల్పించిందన్నారు. అంబేడ్కర్ మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పని చేసిన సమయంలో స్త్రీలకు ఆస్తిలో వాటా కల్పించడంతో పాటు రాజ్యాధికారంలో కూడా రిజర్వేషన్ తీసుకురావాలని సంకల్పించి హిందూ కోడ్ బిల్లును నాడు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. న్యాయశాఖ మంత్రిగా ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్లు దిగిపోవడంతో మనస్థాపానికి గురైన అంబేడ్కర్.. నైతికంగా పదవిని గడ్డిపోచతో భావించి మంత్రి పదవికి రాజీనామా చేశారని అన్నారు. నేటికి మహిళలపై హత్యలు, అత్యాచారాలు, దాడులు, దౌర్జన్యాలు, గృహహింసలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలందరూ ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్, జిల్లా కార్యదర్శి నరేష్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## కొలతల ప్రకారం పనులు చేపట్టాలి



పూడికతీత పనులను పరిశీలిస్తున్న ఆంజనేయులు

**పరకాల :** ఉపాధి హామీ పనులను కొలతల ప్రకారం చేపట్టాలని ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. మండలంలోని మల్లక్కపేట గ్రామంలో జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కొనసాగుతున్న చెరువు పూడికతీత పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. మస్టర్ ప్రకారం కూలీలు ఉన్నారా.. లేదా అని రిజిష్టర్‌ను తనిఖీ చేశారు. టెక్నికల్ అసిస్టెంట్ చూపించిన కొలతల ప్రకారం పనిచేస్తే రోజుకు 272 చొప్పున వంద రోజులకు రూ.27వేల 200 పొందవచ్చని అన్నారు. తక్కువ పనిచేసేవారు నష్టపోతారని అన్నారు. జాబ్‌కార్డు కలిగిఉన్న ప్రతిఒక్కరికీ ఉపాధిహామీలో పని కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఎండాకాలం దృష్ట్యా పని ప్రదేశంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఆయనతో పాటు సిబ్బంది ఉన్నారు.